


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 15 డిసెంబర్ 2021





## జనసేనాని చెప్పిందే ... నేడు హై కోర్ట్ చెప్పింది



ఏపీలో సినిమా టికెట్ ధరలపై నిర్మాతలకు ఊరట కలిగించింది ఏపీ హైకోర్ట్. సినిమా టికెట్లపై ఏపీ ప్రభుత్వ జీ.వో నెం. 35ను కొట్టేసింది హైకోర్టు. ఈమేరకు టికెట్ ధరలను పెంచుకునే వెసులుబాటు కల్పించింది హైకోర్టు. గతంలో టికెట్ రేట్లను తగ్గిస్తూ జీవో జారీచేసింది ఏపీ ప్రభుత్వం. పాత రేట్లు వర్తిస్తాయని తెలిపిన కోర్ట్, ప్రభుత్వ వైఖరి త్వరలో వెల్లడి కానుంది. రిపబ్లిక్' సినిమా ఈవెంట్ లో పవన్ కళ్యాణ్ ఏపీలో టికెట్ రేట్స్ ఇష్యూ గురించి ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఏపీ ప్రభుత్వంతో పాటు ఇండస్ట్రీ పెద్దల తీరుని కూడా ప్రశ్నించారు పవన్. ఈ విషయం అప్పట్లో హాట్ టాపిక్ అయింది. పవన్ చేసిన కామెంట్స్ కి తమకు ఎలాంటి సంబంధం లేదంటూ ఇండస్ట్రీ పెద్దలంతా వెళ్లి ఏపీ మంత్రుల చుట్టూ తిరిగారు. అయినప్పటికీ.. టికెట్ రేట్స్ విషయంలో ఇండస్ట్రీకి అనుకూలంగా ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు. ప్రభుత్వం డిసైడ్ చేసే రేట్లకే టికెట్లను అమ్మాలని.. అది కూడా ప్రభుత్వం ఆన్ లైన్ టికెటింగ్ వ్యవస్థలోనే టికెట్స్ బుక్ చేయాల్సి ఉంటుందని జీవో జారీ చేసింది. ఇప్పటికీ ఈ విషయంపై అప్పుడప్పుడు దర్శకనిర్మాతలు, హీరోలు మాట్లాడుతూనే ఉన్నారు. తాజాగా పవన్ కళ్యాణ్ మరోసారి ఈ ఇష్యూని రైజ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఉక్కు కార్మికులు చేపట్టిన పోరాటానికి మద్దతుగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ దీక్షకు దిగారు. ఆదివారం మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పవన్ దీక్ష చేపట్టారు. ఇదే సమయంలో ఆయన సినిమా టికెట్లు, థియేటర్ల వ్యవహారానికి సంబంధించి ఏపీ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. సినిమాలు ఆపేసి ఆ ఆర్థిక మూలాల్ని కొడితే భయపడతాను అనుకున్నారు. అంత పంతానికి వస్తే ఆంధ్రప్రదేశ్ లో ఉచితంగా సినిమాలు వేసి చూపిస్తాం. ఆర్థిక మూలాల మీద కొట్టినంత మాత్రాన భయపడతామా? సినిమా టిక్కెట్ల అమ్మకంలో పారదర్శకత లేదంటున్నారు. మీ పరిపాలనలో పారదర్శకత ఉందా? ఉంటే కోర్టుల చుట్టూ ఎందుకు తిరుగుతారు? ఆ మాట అంటే బూతులు తిట్టేస్తారు. మీరు అమ్మే మందుకు పారదర్శకత ఉందా? అంతా క్యాష్ అండ్ క్యారీ. ఏడాదిలో రూ. 40 వేల కోట్ల సంపాదన అంట. మన డబ్బులు తీసుకుని మన ఆరోగ్యాలు పాడు చేసి మళ్లీ మనకే అమ్ముతున్నారు. రూ. 700 పెట్టి మందుకొని రూ. 5తో సినిమాకు వెళితే సంతోషమా? ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి కనీసం ఒక్క ప్రాజెక్టుకు అయినా శిలాఫలకం వేశారా? 500 మంది సలహాదారులు ఉన్నారు. ఏమి ప్రయోజనం. స్టీల్ ప్లాంట్ ని ఎలా ఆపాలో తెలియదు అని ఘాటు వ్యాఖ్యలు చేయటం విదితమే. ఈ వ్యాఖ్యలకు పర్యవసానంగా రాష్ట్రంలో ఉన్న సినిమా హాల్ టికెట్లు ధరలు పైన జారీచేసిన జీఓ నెంబరు.35ను రాష్ట్ర హైకోర్టు అడ్డంగా కోట్టివేయటం జరిగింది. ఇన్నిసార్లు రాష్ట్ర హైకోర్టు మొట్టికాయలు వేయటం, మన రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ రెడ్డి కి పూర్తిగా అవమానం, న్యాయ పరిజ్ఞానం శూన్యతకు నిలువుటద్దం. అయనకు తన శాఖ పైన ఏమాత్రం పట్టులేదనే విషయం పలుసార్లు సుస్పష్టం అయింది. హై కోర్ట్ తీర్పు పై సదరు సంబంధం లేని ప్రముఖులు తమ తెలుగు బాషా బూతు పురాణం తో స్పందించాల్సి ఉంది.

## సీపీఎస్ రద్దు చేస్తామని ఉద్యోగుల్ని పచ్చిగా మోసగించారు.!



జనసేన JANASENA

14-12-2021

సీపీఎస్ రద్దు చేస్తామని ఉద్యోగుల్ని పచ్చిగా మోసగించారు

ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి టెక్నికల్ గా మడమ తిప్పి సీపీఎస్ రద్దు విషయంలో ప్రభుత్వ ఉద్యోగులను నిలువునా ముంచారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దు చేస్తామని పాదయాత్రలో హామీలు గుప్పించి, మేనిఫెస్టోలో చెప్పి ప్రభుత్వ ఉద్యోగులను ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి పచ్చిగా మోసం చేశారు. కేవలం ఉద్యోగుల ఓట్లు, మద్దతు కోసమే అబద్ధాలు చెప్పారు. ఇప్పుడు 'మాకు సాంకేతికపరమైన అంశాలు తెలియక హామీ ఇచ్చాం' అనడం శ్రీ జగన్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతారాహిత్యాన్ని వెల్లడిస్తోంది. సీపీఎస్ రద్దు హామీని నీటి మీద రాతలా మార్చడంపై సలహాదారులు సన్నాయి నొక్కులు నొక్కడం కాకుండా... ముఖ్యమంత్రి స్వయంగా సమాధానం చెప్పి తాము తప్పుడు హామీ ఇచ్చామని అంగీకరించాలి.

ఇట్లు

(నాదెండ్ల మనోహర్)

ఛైర్మన్, రాజకీయ వ్యవహారాల కమిటీ,

జనసేన పార్టీ

ANDHRA PRADESH
D.NO. 11-1402, Sri Lakshmi Narasimha Colony,
Mangalagiri, Andhra Pradesh - 522503, India

TELANGANA
Plot No. 72, Prashasan Nagar,
Jubilee Hills, Hyderabad, Telangana - 500033, India,
Contact : 91-40-23545990


www.janasenaparty.org contact@janasenaparty.org /janasenaparty

శతఘ్ని న్యూస్: ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి టెక్నికల్ గా మడమ తిప్పి సీపీఎస్ రద్దు విషయంలో ప్రభుత్వ ఉద్యోగులను నిలువునా ముంచారు.! అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లోనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్) రద్దు చేస్తామని పాదయాత్రలో హామీలు గుప్పించి, మేనిఫెస్టోలో చెప్పి ప్రభుత్వ ఉద్యోగులను ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి పచ్చిగా మోసం చేశారు. కేవలం ఉద్యోగుల ఓట్లు, మద్దతు కోసమే అబద్ధాలు చెప్పారు. ఇప్పుడు 'మాకు సాంకేతికపరమైన అంశాలు తెలియక హామీ ఇచ్చాం' అనడం శ్రీ జగన్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతారహిత్యాన్ని వెల్లడిస్తోంది. సీపీఎస్ రద్దు హామీని నీటి మీద రాతలా మార్చడంపై సలహాదారులు సన్నాయి నొక్కులు నొక్కడం కాకుండా... ముఖ్యమంత్రే స్వయంగా సమాధానం చెప్పి తాము తప్పుడు హామీ ఇచ్చామని అంగీకరించాలి అంటూ వైసీపీ ప్రభుత్వం పై ఫైర్ అవుతూ....,జనసేన పార్టీ తరపున వైసీపీ ప్రభుత్వం యొక్క తీరును ఎండగడుతూ ప్రెస్ నోట్ విడుదల చేసిన జనసేన పార్టీ ఛైర్మన్, రాజకీయ వ్యవహారాల కమిటీ శ్రీ నాదెండ్ల మనోహర్..!



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 15 డిసెంబర్ 2021




## అమరావతి రైతులకు తిరుపతి పట్టణము నందు రెండవ రోజు మద్దతు తెలిపిన జనసేన

**న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు**

శతఘ్ని న్యూస్: అమరావతి రైతులకు మద్దతుగా తిరుపతి పట్టణమునందు రెండవ రోజు పాదయాత్రలో పాల్గొని వారికి పూర్తి మద్దతు తెలియజేసిన జనసేన.

అమరావతి నుంచి పాదయాత్రగా తిరుపతి సోమవారం సాయంత్రం చేరుకొని మంగళవారం ఉదయం తిరిగి పాదయాత్ర కొనసాగించిన అమరావతి రైతులకు ఘనస్వాగతం తెలియజేసి మద్దతు తెలియజేసిన చిత్తూరు జిల్లా జనసేన పార్టీ. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ లు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వీరమహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొని రైతులకు సంఘీభావం తెలుపుతూ వారితో కలిసి అలిపిరి శ్రీవారి పాదాల చెంత వరకు పాదయాత్రలో మమేకమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరి ప్రసాద్ మాట్లాడుతూ అమరావతి రైతులకు స్వాగతం తెలుపుతూ లక్ష్మీపురం సర్కిల్ వద్ద కొందరు ఒక విచిత్రమైన ఫ్లెక్స్ లను ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో “మీతో మాకు గొడవలు వొద్దు మీకు స్వాగతం, మాకు మూడు రాజధానులు కావాలి అని కింద తిరుపతి ప్రజలు అని ఉంది, మీకు ఎలా ఈ ఫ్లెక్సీలు కట్టడానికి తిరుపతి పట్టణం లో కమిషనర్ పర్మిషన్ ఇచ్చారు, మా జనసేన పార్టీ ఫ్లెక్సీలు కడితే ఉదయాన్నే ఐదు గంటలకు వచ్చి పర్మిషన్ లేదని తీసేస్తారు, మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే మీ పేర్లు వేసి ఈ ఫ్లెక్సీ కట్టి ఉంటే బావుండేది అంతేగాని దొంగచాటుగా దొంగ పనులు, ఈ రాష్ట్ర అంతట అమరావతి రైతులకు మద్దతు తెలుపుతున్నారు అలాగే తిరుపతి పట్టణ ప్రజలు కూడా మద్దతు తెలుపుతున్నారు, మీరు ఎవరు తిరుపతి ప్రజలు మూడు రాజధానులు కావాలని చెప్పడానికి అని ఆగ్రహించారు. తిరుపతి ఇన్చార్జ్ కిరణ్ రాయల్ మాట్లాడుతూ వేలాదిగా ఈ పాదయాత్రలో పాల్గొంటున్న రైతులను ఇలాంటి ఫ్లెక్సీలు కట్టి అవమానించడం అని అదేవిధంగా వైసిపి నాయకులకు భయం మొదలైంది తిరుపతి ప్రజలందరూ మూడు రాజధానులు మద్దతుగా తెలియజేస్తున్నారు రేపు రాబోయేది నూటికి నూరు శాతం జనసేన ప్రభుత్వామే అని స్పష్టం చేశారు. జనసేన నేతలు మాట్లాడుతూ తమ జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గ నాయకులు అందరూ ఇక్కడ పాల్గొన్నారు, అమరావతి ఈ రాష్ట్రానికి రాజధానిగా ఉండాలని రైతుల కోర్కెలు నెరవేర్చాలని ఈ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత కోర్కెలు కోరామని తెలియజేశారు.


















# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




బుధవారం, 15 డిసెంబర్ 2021

## రాజోలు ప్రజలు రాపాకను తిరస్కరిస్తారని.. వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పుతారు: కందుల దుర్గేష్





**జనసేన ఎమ్మెల్యే రాపాకపై ఫైర్ అయిన జనసేన జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్**

**జనసేన నాయుకులు, కార్యకర్తల పై అక్రమంగా కేసులు పెట్టిన ఎమ్మెల్యే రాపాక**

**జనసేన శ్రేణులపై ఎస్సీ, ఎస్టీ కేసులు పెట్టడం అన్యాయం**

**కష్టపడి రాపాకను గెలిచిన వారిపై కేసులు పెట్టడం దారుణం**

**ఎన్నికేసులు పెట్టినా జనసేనపార్టీ అండగా ఉంటుంది... భయపడే పరిస్థితి లేదు**

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, మలికిపురం మండలం లక్కవరంలో సభలో జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడికి కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ముందుగా ఇటివల మృతిచెందిన మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, ఆర్మీ చీఫ్ బిపిన్ రావత్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలనుద్దేశించి జిల్లా అధ్యక్షుడు కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాజోలులో జనసేనపార్టీలో కష్టపడి రాపాక వరప్రసాదరావును గెలిపించిన వారిపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి వేధించటం అన్యాయమని అధికార పార్టీతో చేతులు కలిపి జనసేన శ్రేణులను మానసికంగా వేధిస్తున్నారని.. ఎన్ని విధాలుగా ఇబ్బందులు పెట్టినా జనసేనపార్టీ అండగా ఉంటుందని కందుల దుర్గేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ కందుల దుర్గేష్, శ్రీ పితాని బాలకృష్ణ, శ్రీ DMR శేఖర్, మామిడికుదురు మండలం జనసేన పార్టీ నాయకులు, రాజోలు నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు పాల్గొన్నారు. శతఘ్ని న్యూస్ జనసేన పార్టీకి చేస్తున్న సేవలను జనసేన నాయకులు కొనియాడారు.

## జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించిన నాయకులు

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో కాకినాడ ముత్తా గోపాలక్రిష్ణ క్లబ్ జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ ల సమావేశం ఏర్పాటు చేసి జనసేన పార్టీ భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ సమావేశంలో తూర్పుగోదావరి జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్, కాకినాడ రూరల్ ఇంచార్జ్, మరియు ఫాచ్ సభ్యులు శ్రీ పంతం నానాజీ, శ్రీ ముత్తా శశిధర్, శ్రీ తుమ్మలబాబు, శ్రీ అత్తిసత్యనారాయణ, శ్రీ శెట్టిబత్తుల రాజబాబు, శ్రీ వరుపుల తమ్మయ్యబాబు, శ్రీ పితాని బాలకృష్ణ, శ్రీ పాఠంశెట్టి సూర్యచంద్ర, శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్, శ్రీ మేడ గురుదత్తప్రసాద్, శ్రీ మరెడ్డి శ్రీనివాస్ మరియు శ్రీ తాటికాయల వీరబాబు పాల్గొన్నారు.





## జనసేన పార్టీ బలోపేతానికి నిరంతర కృషి: నేరెళ్ళ సురేష్

శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లాలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆ పార్టీ నేత నేరెళ్ళ సురేష్ తెలిపారు. కొద్ది రోజుల క్రితం ఆయన జనసేన పార్టీలో చేరిన సందర్భంగా ఝాన్సీ రాయల్ సోల్జర్స్ వ్యవస్థాపకులు అన్నదాసు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో సురేష్ ను సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా జనసేన పార్టీ ముందుకు వెళ్తుందని, నేడు ఆ పార్టీతో కలసి ముందుకు సాగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఏన్నో ఏళ్లగా పరిష్కారం కాని సమస్యలకు పవన్ కళ్యాణ్ కొత్తదారి చూపారన్నారు. ఏక్కడ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అక్కడ పవన్ ప్రత్యక్షమయ్యి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపుతున్నారన్నారు. అవినీతి రహిత, ఓటుకు నోటు లేని రాజకీయాల కోసం పవన్ నిరంతరం పోరాడుతారన్నారు. ప్రత్యేక హోదా, ఉద్దానం కిడ్నీ బాధితుల ఇబ్బందులు, అగ్రికల్చర్ విద్యార్థుల సమస్యలు, చేనేత కార్మికుల కష్టాలు, యూనివర్సిటీ విద్యార్థుల ఆర్తనాదాలు, ఇలా ఏన్నో సమస్యలకు పవన్ అడ్డుకట్ట వేసారన్నారు. 2024 ఎన్నికల్లో అధికార పార్టీకి, ప్రతిపక్ష పార్టీకి ముచ్చెమటలు పట్టించడం ఖాయమని తెలిపారు. పవన్ ఆశయ సాధన కోసం జన సైనికులంతా నిరంతర కృషి చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికై ముందుకు రావాలన్నారు. నిత్యం పవన్ కళ్యాణ్ ప్రజాభివృద్ధి కోసమే పోరాడుతారు తప్ప పదవుల కోసం కాదన్నారు. పవన్ లాంటి నిజాయితీ నాయకుడు మనకు దొరకటం మన అదృష్టమన్నారు. భవిష్యత్తులో పవన్ వల్లే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.



## ప్రజా వ్యతిరేక నిర్ణయాలు మానుకోండి

**35 జీవోను రద్దు చేసిన హైకోర్టు**

**హర్షం వ్యక్తం చేసిన జనసేన జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల**



శతఘ్ని న్యూస్: సినిమా టికెట్ల రేట్లు తగ్గిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 35ను హైకోర్టు రద్దు చేయడం జగన్ రెడ్డి ప్రభుత్వానికి చెంప పెట్టు అని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల అన్నారు. మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. మూడేళ్ళ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్నీ ప్రజా వ్యతిరేక నిర్ణయాలే అన్నారు. ఉన్నతమైన న్యాయస్థానాలు చివాట్లు, ముట్టికాయలు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరు మారడం లేదన్నారు. ప్రజలు అనేక సమస్య సతమతమౌతుంటే, జగన్ రెడ్డి మాత్రం నియంత పాలన సాగిస్తున్నారన్నారు. అన్ని పథకాలు అవినీతిమయం, అభివృద్ధి శూన్యం, రహదారులు, రోడ్లు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇలా ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కోర్టు తీర్పులుతోనైన బుద్ధి తెచ్చుకోవాలని సూచించారు. లేదంటే ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబడక తప్పదని జనసేన పార్టీ రాష్ట్ర మత్స్య వికాస విభాగం కార్యదర్శి పొక్కింగారి రాజు హెచ్చరించారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




బుధవారం, 15 డిసెంబర్ 2021

## ఆలమూరు గ్రామ జనసేన అధ్యక్షుడిగా కట్టా రాజు..!

శతఘ్ని న్యూస్: ఆలమూరు గ్రామ జనసేన పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక! గ్రామ అధ్యక్షులుగా కట్టా రాజు! శెట్టిబలిజ సామాజికవర్గం నేత!బండారు శ్రీనివాస్!

ప్రజలలో మార్పు మొదలైందని, జనసేనాని పవన్ కళ్యాణ్ ఒక నమ్మకమైన నాయకుడిగా, ప్రజలకు జనసేనాని ఆశయాలు ప్రతి ఒక్కరికి నచ్చి, మెచ్చి ఆకర్షితులవుతున్నారు, అన్ని వర్గాల నుంచి ఈ భారీ చేరికలు జనసేన పార్టీ బలోపేతానికి నిదర్శనం!

తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలో, ఆలమూరు మండలంలోని, ఆలమూరు గ్రామమునకు చెందిన జనసేన పార్టీ నూతన కార్యవర్గం లాంఛనంగా ఎన్నిక కాబడినది. ఆలమూరు గ్రామం జనసేనపార్టీ అధ్యక్షులుగా కట్టా రాజును, గ్రామ జనసైనికులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బండారు శ్రీనివాస్ నాయకత్వంలో పలువురు గ్రామస్తులు, అన్ని వర్గాల నుంచి జనసేన పార్టీలోకి భారీగా చేరినారు. పార్టీలోకి చేరిన వారిని ఎంతో ఆత్మీయతతో దుశ్శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి అభినందనలు బండారు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ భారీ చేరికలతో జనసేనపార్టీ ఆలమూరు మండలంలోనూ, గ్రామం లోనూ మరింత బలోపేతంమై, తిరుగులేని శక్తిగా బండారు శ్రీనివాస్ నాయకత్వంలో అంచెలంచెలుగా బలోపేతమై పటిష్టమైన స్థాయికి చేరుకున్నదని, ఆలమూరు గ్రామ ప్రజలు, జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయకులు జిల్లా జాయింట్ సెక్రటరీ తాళ్ల డేవిడ్, కొత్తపేట మండలం పలివెల శివారు తులా రాజు, మరొక జిల్లా కార్యదర్శి, పినపల్ల సర్పంచ్ సంగీత సుభాష్, జనసేన పార్టీ ప్రముఖ సీనియర్ నాయకులు గారపాటి త్రిమూర్తులు, ఆలమూరు మండల జనసేన అధ్యక్షులు సురపు రెడ్డి సత్య, జనసేన యువ నాయకులు సలాది జయప్రకాష్ నారాయణ (జెపి), జనసేన సీనియర్ నాయకులు ధనరాజ్ నాయుడు, చల్ల వెంకటేశ్వర రావు, సిరిగిరి పట్టాభి, పసుపు లేటి సాయిబాబా, లంకే సతీస్, ఎరుకొండ విశ్వేశ్వర రావు, గుత్తుల రాంబాబు, నాసిక వెంకటేశ్వరరావు, కొండేపూడి వరప్రసాద్ రావు, వీరమహిళ జనసేన బిసి శెట్టిబలిజ సామాజిక వర్గం నేత కోట వరలక్ష్మి, పలువురు కార్యవర్గ సభ్యులు, జనసైనికులు నాయకులు పాల్గొన్నారు.




## ఆదివాసీ భాష వాలంటీర్లను ప్రభుత్వం తక్షణమే రెన్యువల్ చేయాలని జనసేన డిమాండ్

శతఘ్ని న్యూస్: ఆదివాసి విద్య అభివృద్ధి కోసం నియమించిన ఆదివాసి భాష విద్యా వాలంటీర్లను ప్రభుత్వం తక్షణమే రెన్యువల్ చేయాలని జనసేన పార్టీ ఎక్స్ ఎంపిటిసి సాయిబాబా, దురియా, సన్యాసిరావు, తదితరులతో మంగళవారం సమావేశమయ్యారు. అనంతరం ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ఏజెన్సీలో మాతృభాషలో భాగంగా విద్యార్థి విద్యార్థులకు విద్యాబోధనకు గత ప్రభుత్వ హయాంలో ప్రాధాన్యం ఇచ్చాయని, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం నేటికి ఆదివాసి భాష విద్యా వాలంటీర్లను రెన్యువల్ చేయకపోవడంతో ఒకపక్క ఆదివాసి విద్యార్థినీ విద్యార్థులు విద్యకు ఆమడ దూరంలో ఎదుర్కొనే పరిస్థితి నెలకొంటుందని, మరోపక్క ఆదివాసి భాష వాలంటీర్లు రెన్యువల్ కాకపోవడంతో కుటుంబ పోషణ లేక తల్లడిల్లే పరిస్థితి ఎదుర్కొంటున్నారని, దీనిపై ప్రభుత్వం పునరాలోచించాలని ఈ సందర్భంగా జనసేన పార్టీ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా, సి ఆర్ టి లను రెన్యువల్ చేయకుండా ఉండడం వలన ప్రాథమిక పాఠశాలలోని సుమారు నాలుగు వేల మంది చిన్నారులు విద్యకు దూరం అవుతున్నారని, విద్యార్థులకు ప్రాథమిక విద్య పునాది అనే విషయాన్ని ప్రభుత్వం విస్మరించిందని, ఇటువంటి ధోరణి ప్రభుత్వం విడనాడాలని ప్రభుత్వానికి సూచించారు. ఆదివాసి భాష విద్య వాలంటీర్లు పాడేరు ఐటీడీఏ ప్రాంగణంలో రిలే నిరాహార దీక్ష చేపడుతున్నా ప్రభుత్వానికి కనీసం చీమకుట్టినట్లు కూడా అనిపించలేదా అని ఈ సందర్భంగా ప్రభుత్వంపై ధ్వజమెత్తారు, ఇప్పటికైనా ప్రభుత్వమా మీ కళ్ళు తెరవండి ఆదివాసి భాష విద్యా వాలంటీర్ల సమస్యను పరిష్కరించేందుకు ముందుకు రండి అని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో సరైన సమయంలో మీకు బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలిపారు. ఆదివాసి భాష విద్య వాలంటీర్లను పాడేరు ఐటిడిఎ లో ప్రాంగణంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు జనసేన పార్టీ తరఫున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, ఆటో యూనియన్ నాయకులు, కొండలరావు, తులసి రామ్, సింహాద్రి, రాజ్ కుమార్, అప్పన్న, బాబురావు, అప్పారావు, రఘువరన్, తదితరులు పాల్గొన్నారు.



## వేతనాలు--- పెన్షన్లపై చీఫ్ సెక్రెటరీ లెక్కలు ఉద్యోగుల్నీ, ప్రజల్నీ తప్పుదోవ పట్టిస్తున్నాయి

*111% ఖర్చు చేస్తున్నట్లు అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు?

శతఘ్ని న్యూస్: ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వేతనాలు, ఫించన్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చెబుతున్న లెక్కలు నమ్మశక్యంగా లేవని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగులతోపాటు యావత్ రాష్ట్ర ప్రజానీకాన్ని తప్పుదోవ పట్టించేలా అంకెల గారడీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయంలో 111% మేర జీతాలు, పెన్షన్లకే వెళ్లిపోతుంది అంటే ఎవరైనా నమ్ముతారా? రాష్ట్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టే బడ్జెట్లో ఎందుకు ఈ విషయం ప్రస్తావించలేదు. ఇదే నిజమైతే ఆ విషయాన్ని అసెంబ్లీలో ఎందుకు చెప్పలేదు? అసెంబ్లీలో లెక్కలు పక్కాగా చెప్పాల్సి ఉంటుంది. చీఫ్ సెక్రటరీతో ఈ తప్పుడు లెక్కలతో నివేదికను ఎవర్ని మోసపుచ్చడానికి తయారు చేయించారు. ప్రభుత్వ ఉద్యోగులకు, ప్రజలకు దూరం పెంచేందుకే ఇలాంటి నివేదికలు ప్రకటిస్తున్నారు.

* ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేసిన ఉద్యోగాలెన్ని?

నెలకు ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు అవుతున్న వ్యయం రూ.4,600 కోట్లు మేరకే ఉంటుందని ఉద్యోగ సంఘాలు ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నాయి. ఆ విషయం నిజం కాకపోతే అప్పుడే చీఫ్ సెక్రటరీ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎందుకు ఖండించలేదు. ఏటా రూ.67వేల కోట్లు ఖర్చవుతోందని ఎందుకు ప్రకటించలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక నియమించిన వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది జీతాలను కేంద్రం ఇచ్చే నిధుల నుంచే మళ్లిస్తున్నారు. ఇక ఏ దశలో రాష్ట్ర ఖజానాకు భారం పడుతుందో పారదర్శకంగా చెప్పాలి. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేసిన ఉద్యోగాలు ఎన్ని? జాబ్ మేళా స్థాయిలో వందలు, వేల ఉద్యోగాలేమైనా ఇచ్చారా? ప్రతి ఏటా ప్రభుత్వ ఉద్యోగం నుంచి సుమారుగా 15 వేల మంది రిటైరవుతున్నారు. ఆ మేరకు భర్తీ చేయలేదు. రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయలేదు. మరి ఏ విధంగా వ్యయం పెరిగిందో వెల్లడించాలి. ఉద్యోగులకు వేతనాలు పెంపులోనే ఇంతగా అంకెల గారడీ చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్న యంత్రాంగం రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో ఇంకెన్ని తప్పుడు లెక్కలు వేస్తుందో అనే అనుమానం కలుగుతోంది. రాష్ట్రానికి వస్తున్న రాబడి కంటే ఎక్కువగా జీతాలకు ఇస్తున్నామని చెప్పడం ఆర్థిక శాఖ దివాళాకోరుతనాన్ని వెల్లడిస్తోంది. ఈ తప్పుడు లెక్కలను ప్రతి ఉద్యోగి ప్రశ్నించాలి--- ప్రజలకు వివరించాలని శ్రీ నాదెండ్ల మనోహర్ కోరారు.



## అగ్నిప్రమాద బాధితునికి నిత్యావసరాలతో మనోధైర్యాన్నిచ్చిన అయినవిల్లి జనసేన


శతఘ్ని న్యూస్: అయినవిల్లి మండలం మూలపాలెం గ్రామంలో నేదునూరి గణపతి పాటి సూర్యనారాయణలకు సంబంధించిన రెండు పూరిళ్ళు అగ్నికి ఆహుతి అవ్వడం జరిగిందని తెలుసుకుని జనసేన సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు సంఘటనా స్థలాన్ని చూసి వారికి నిత్యావసర సరుకులు మరియు రైస్ ప్యాకెట్లు జనసేన పార్టీ అయినవిల్లి మండలం ద్వారా అందజేయడం జరిగింది. వారికి ధైర్యం చెప్పి ప్రభుత్వం తరఫున మీకు న్యాయం జరగకపోతే జనసేన ముందుండి పోరాడుతుందని తెలియజేశారు. అగ్నికి ఆహుతి అయిన వారు త్వరగా కోలుకుంటారని కోలుకోవాలని వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్ద చంటిబాబు, పెంటపాటి రవి నాయుడు, సర్పంచులు సలాది బుచ్చిరాజు, మేడిద దుర్గా ప్రసాద్, ఎంపిటిసి సభ్యులు అడపా నాగభూషణం, కుప్పాల రాంబాబు, గుర్రాల రాంబాబు, అయినవిల్లి ఉప సర్పంచ్ పోలిశెట్టి రాజేష్, పెంట శ్రీనివాస్ నాయుడు, సలాది శ్రీరామ్ దామిశెట్టి రాజా, పడాలి గిరి, కోలా నాగు పాల్గొనడం జరిగింది.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం




బుధవారం, 15 డిసెంబర్ 2021

## జనసేన పార్టీ రైతు సభకు భారీగా తరలి రావాలని కరపత్రాల వితరణ

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఆరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య అదేశాలు మేరకు ఈ నెల 16వ తేదీన జి.మాడుగుల మండలం మద్దిగరువు గ్రామంలో జరుగు జనసేన పార్టీ రైతు సభకు ప్రజలు అందరు విచ్చేసి జయప్రదం చేయాలని సంత బయలులో సభ యొక్క కరపత్రాలు పంచటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడేరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు నందోలి మురళి కృష్ణ, ఉపాధ్యక్షుడు సాలేబు అశోక్, సోషల్ మీడియా వింగ్ కీల్లో అశోక్ కుమార్ మరియు జనసైనికులు పాల్గొన్నారు.




## ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగ కమిటీ నియమించిన లక్ష్మణ్ గౌడ్

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బొంగునూరి మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట ఇన్చార్జ్ శ్రీ శంకర్ గౌడ్ సూచనలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన యూత్ వింగ్ కమిటీని ప్రకటించిన జనసేన పార్టీ తెలంగాణ యూత్ వింగ్ అధ్యక్షులు శ్రీ లక్ష్మణ్ గౌడ్.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో జనసేన పార్టీని బలోపేతం చేసేలా, ప్రజల్లోకి బలంగా పార్టీని తీసుకువెళ్లాలనే జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా, జనసేన పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ బొంగునూరి మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఇంచార్జ్ శ్రీ నేమూరి శంకర్ గౌడ్ సూచన మేరకు, పార్టీ కోసం తొలి నుండి కష్టపడిన యువ జనసైనికులను నాయకులుగా తీర్చిదిద్దే ప్రణాళికతో జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ యువజన విభాగం కార్యవర్గాన్ని ప్రకటిస్తున్నాను. రానున్న రోజుల్లో మండల, నియోజకవర్గ స్థాయి యువజన కమిటీలను కూడా పూర్తిస్థాయిలో వేసి పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయనున్నాము. రానున్న ఎన్నికల్లో విజయం లక్ష్యంగా పనిచేయనున్నాం.

జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన విభాగం.

మధు రావుల అధ్యక్షులు
హరి రాసురి – ఉపాధ్యక్షులు
పల్లె మహేష్ గౌడ్ ఉపాధ్యక్షులు
తడికపెల్లి అరవింద్ ఉపాధ్యక్షులు
శివా రెడ్డి చల్లా – జనరల్ సెక్రటరీ
మంథని శ్రవణ్ – ఆర్గనైజింగ్ సెక్రెటరీ
పతకాల ప్రవీణ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ
ప్రసాద్ గౌడ్ – ఆర్గనైజింగ్ సెక్రెటరీ
గోపి – సెక్రటరీ
అంతపుర్ల రాజు – సెక్రెటరీ
అజయ్ గౌడ్ ఎక్సిక్యూటివ్ సభ్యులు
సందీప్ పడాల ఎక్సిక్యూటివ్ సభ్యులు
రాజేందర్ జక్కుల ఎక్సిక్యూటివ్ సభ్యులు
అనిల్ ముదిరాజ్ ఎక్సిక్యూటివ్ సభ్యులు
అనిల్ తేజ్ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
గగన్ పండుగ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
రాజేష్ ఎక్సిక్యూటివ్ సభ్యులు
K అనిల్ రెడ్డి – ఎక్సిక్యూటివ్ సభ్యులు
రాజ్ కుమార్ – ఎక్సిక్యూటివ్ సభ్యులు
MD అబ్బాస్ ఎక్సిక్యూటివ్ సభ్యులు

## దెందులూరు లో జనసేన పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం

శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గం బాపిరాజుగూడెం గ్రామం జనసేన పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు గారి ఆదేశాల మేరకు మట్టా సుధాకర్, మట్టా రంగబాబు(నడిపల్లి గ్రామం) మరియు యాళ్ళ వెంకటేశ్వరరావు (బాపిరాజుగూడెం గ్రామం) గార్ల నేతృత్వంలో జనసేన పార్టీ కార్యకర్తల సంయుక్త సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాయకులకు, జన సైనికులకు భవిష్యత్తు కార్యాచరణ మరియు పార్టీ బలోపేతం చేయటానికి చేయవలసిన కార్యక్రమలు తెలుపుతూ సమావేశంలో పాల్గొన్న వారి సలహాలు & సూచనలు తీసుకుంటూ కొఠారు ఆదిశేషు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కొఠారు ఆదిశేషు గారితో పాటు ఏలూరు జనసేనపార్టీ నగరాధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, పార్టీ నాయకులు మట్టా సుధాకర్, మట్టా రంగబాబు, బాపిరాజుగూడెం గ్రామ నాయకులు యాళ్ళ వెంకటేశ్వరరావు, చింతలపూడి కొండలు, చింతలపూడి దామోదరరావు, పుప్పాల రామకృష్ణ, పుప్పాల మునేశ్వరరావు, యాళ్ళ సుధాకర్ మరియు జనసేన కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా డోన్ జనసేన

శతఘ్ని న్యూస్: డోన్ నియోజకవర్గం బేతంచెర్ల నగర పంచాయతీ జనసైనికులతో డోన్ నియోజకవర్గ నాయకులు శ్రీ బాలు యాదవ్ ఇంకా బలంగా జనసేన పార్టీ కార్యక్రమాలు చేపట్టి పార్టీని ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలో జనసైనికులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.




## వృద్ధాప్య పెన్షన్ 3000 పెంచాలని జనసేన డిమాండ్




శతఘ్ని న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 2019 అసెంబ్లీ ఎన్నికల ముందు "వృద్ధాప్య పెన్షన్" 3000 వరకు పెంచుతాం అని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడి దాదాపు మూడు సంవత్సరాలు అవుతుంది, మూడో విడత పెంచవలసిన వృద్ధాప్య పెన్షన్ ప్రస్తుతం రెండో విడత మాత్రమే పెంచడం ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరిగింది. మాటతప్పని మడమ తిప్పని నాయకులు అని గొప్పలు చెప్పుకుంటూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారు, వృద్ధాప్య పెన్షన్ 2750 రూపాయలు చేయవలసింది పోయి, 2500 మాత్రమే చేయడం ద్వారా వృద్ధులు మోసపోతున్నారు. ఈ వృద్ధాప్య పెన్షన్ 3వ విడత కూడా ఒకేసారి పెంచాలని జనసేన పార్టీ తరుపున ప్రకాశం జిల్లా, కొండేపి నియోజకవర్గం, జనసేన పార్టీ నాయకులు కనపర్తి మనోజ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వీఆర్వోల దీక్షకు జనసేన నాయకుల సంఘీభావం

శతఘ్ని న్యూస్: తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, మంత్రి అప్పలరాజు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని వీఆర్వోలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ కొత్తపేట తహసిల్దారు కార్యాలయం వద్ద వీఆర్వోలు చేపట్టిన నిరసన దీక్షలు మంగళవారం 12 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారికి కొత్తపేట జనసేన పార్టీ నాయకులు అంబటి పరమేశ్వర రావు, తులా రాజు, కంఠంశెట్టి చంటి, చోడపనీడి ఉమామహేశ్వరరావు, యెలిశెట్టి శివ, వీధి జానకిరామ్ సంఘీభావం తెలిపారు.




## మర్రిపాడు మండల జనసేన పార్టీ జనసైనికులకు సత్కారం

శతఘ్ని న్యూస్: మర్రిపాడు మండల కేంద్రంలో మండల నాయకులు చిన్నా జనసేన అధ్యక్షతన జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ కోట్టె వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి ఫ్రూట్స్ స్వీట్స్ పంచటం జరిగింది. అనంతరం మర్రిపాడు మండలంలో మొదటి నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న జనసైనికులు వనం పవన్ కుమార్, ఉదయ్ చిరు సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మర్రిపాడు మండల నాయకులు చిన్నా జనసేన, జిల్లా సంయుక్త కార్యదర్శి వనం పవన్ కుమార్ మండల ప్రచారకార్యదర్శి ఉదయ్, గంటా అంజి మరియు స్థానికులు పాల్గొని విజయవంతం చేశారు.

